## ప్రజావాణికి 25 దరఖాస్తులు



**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం :** ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కారించాలని ప్రజలు 25 దరఖాస్తులు చేసుకున్నట్లు ఆర్‌డిఒ అనంతరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం ఆర్‌డిఒ మాట్లాడుతూ ఎంపిడిఒ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం డివిజన్ స్థాయి ప్రజావాణి నిర్వహించినట్లు తెలిపారు. ప్రజావాణిలో ఫార్మాసిటి పరిధిలో భూ భారతి సమస్యలు 16, మంచాల మండలంలోని రెవిన్యూ సమస్యలు 4, ఫించ్చన్లు 4, ఆర్‌టిసి 1 సమస్యలపై ప్రజలు పిర్యాధు చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మండల అభివృద్ధి అధికారి అపర్ణ



**ప్రజాపక్షం/షాబాద్:** విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి అపర్ణ అన్నారు. సోమవారం షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి అపర్ణ మాట్లాడుతూ.. వేసవిలో విద్యార్థులు సమయం వృద్దా చేయకుండ మంచి అలవాట్లు చేసుకునే విధంగా అనుభవం ఉన్న అధ్యాపకుల ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఉదయం నుండి సాయంత్రం వరకు యోగ, గేమ్స్, డ్రాయింగ్, కరాటే, స్పోకేన్ ఇంగ్లీష్, నేర్పిస్తున్నట్లు వివరించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశం వినియోగించేకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య అధికారి లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, సుశీల, నిర్మల, సర్పంచ్ గుండాల అశోక్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన బస్సులను తక్షణమే పునరుద్ధరించాలి..

ప్రజావాణిలో ఆర్‌డిఒకు వినతి



**ప్రజాపక్షం/యాచారం :** రద్దుచేసిన బస్సులను ప్రభుత్వం తక్షణమే పునరుద్దరించాలని పిఆర్‌జి పౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పోద్దుటూరి రవీందర్‌గుప్త కోరారు. సోమవారం ఇబ్రహింపట్నంలో నిర్వహిస్తున్న ప్రజాధర్బార్‌లో అర్‌డిఒ అనంతరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈసంధర్భంగా రవీందర్ గుప్త మాట్లాడుతూ వేసవి సెలవుల పేరిట గ్రామీణ ప్రాంతాలకు చెందిన బస్సులను రద్దు చేయడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇబ్రహింపట్నం డిపో పరిధిలోని తాడిపర్తి, మేడిపల్లి, కోత్తపల్లి, కందుకూర్, మొండిగౌరేల్లి,అమన్‌గల్, అజిల్లాపూర్ వైపు నైట్ హాల్ట్ బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సకాలంలో బస్సు సౌకర్యం కల్పించి అదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోద్దుటూరి సురేంధర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకుంట చెరువు కట్ట పునరుద్దరణ



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని ధర్మన్నగూడ గ్రామ సమీపంలో ఉన్న ఎర్రగుంట పనులను ఇరిగేషన్ అధికారుల ప్రత్యేక చొరవతో చెరువు కట్టను పురుద్దరణ చేసినట్లు వ్యవసాయ కార్మికసంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య తెలిపారు. కాకతీయుల కాలంలో నిర్మించిన ఎర్రకుంట చెరువును గ్రామానికి చెందిన భూస్వాములు ధ్వంసం చేశారని తెలిపారు. గ్రామంలో ఉన్న చెరువును అధికారులు సందర్శించి చెరువు కట్టను పరిశీలించారు. ద్వసం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువును పునరుద్దరించి రైతులకు అండగా ఉంటమన్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎం.బాలరాజ్, మాజీ సర్పంచ్ బాషయ్య, మాజీ వైస్‌ఎంపిపి శ్రీమన్నారాయణ, పి.రమేశ్, ఎన్.సత్తయ్య, పి.సత్యనారాయణ, ఎం.సత్తయ్య, జె.అనంద్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు పాల్పడ్డ బండి భగీరథను శిక్షించాలి

బిఆర్‌ఎస్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా డిమాండ్

**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథను కఠినంగా శిక్షించాలని బిఆర్‌ఎస్ శేరిలిగంపల్లి నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం గచ్చిబౌలిలోని సైబారాబాద్ కమీషనరేట్ కార్యలయం వద్ద ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు భగీరథపై డ్రగ్స్ సేవించడం, మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడం వంటి ఆరోపణలు ఉన్నా, తన కుమారుడు ఎటువంటి తప్పు చేయలేదని మంత్రి చెప్పడం సిగ్గు చేటన్నారు. తన కుమారుడు ఎటువంటి తప్పు చేయలేదని తెలుపుతున్న బండి సంజయ్ దేవుళ్ళ పేరు చెప్పకోని రాజకీయాలు చేస్తున్నారు కదా, వెంటనే చార్మినార్ వద్ద గల లక్ష్మి దేవి ఆలయం వద్ద తమ కుటుంబ సభ్యులతో కలసి వచ్చి తడి బట్టలతో శపథం చేయగలరా అని సవాల్ విసిరారు. పోలీసులు బండి భగీరథపై పోక్సో కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం అరెస్ట్ చేసి విచారణకు అదేశించాలని డిమాండ్ చేశారు.



# హైదరాబాద్‌లో ప్రారంభమైన జనగణన

హౌస్ లిస్టింగ్' ప్రక్రియ షురూ
ఇంటింటికీ రానున్న ఎన్యూమరేటర్లు
అధికారులకు ప్రజలు సహకరించాలి
ప్రిన్సిపల్ సెన్ససన్ అధికారి ఆర్.వి.కర్ణన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జనగణన 2027 ప్రక్రియ నిర్వహణ కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రిజీయన్(క్యూర్) పరిధిలో జనగణన2027 తొలి దశ కార్యక్రమాలు సోమవారం అధికారికంగా ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పన్వర్‌హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు అదనపు ప్రిన్సపల్ సెన్సస్ అధికారి బి.సంతోష్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. 'హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్' ప్రక్రియ ఈనెల 11 నుంచి జూన్ 9 వరకు కొనసాగనుందని చెప్పారు. జనగణన ప్రక్రియ కోసం నగరాన్ని మొత్తం 19,868 హౌస్ లిస్టింగ్ బ్లాకులుగా (హెచ్ఎల్‌బి)లుగా విభజించినట్లు తెలిపారు. ప్రతి ఎన్యూమరేటర్‌కు సుమారు 200 నుంచి 300 ఇళ్ల వరకు కేటాయించగా, నగరవ్యాప్తంగా 21,773 మంది ఎన్యూమరేటర్లు, 3,402 మంది సూపర్‌వైజర్లు విధుల్లో పాల్గొంటారన్నారు. వీరికి ఏప్రిల్ 18 నుంచి మే 5 వరకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.

**డిజిటల్ ద్వారా జనగణన...** ఈ దఫా జనగణను డిజిటల్‌గా జరుపుతున్నామని కర్ణన్ చెప్పారు. ఎన్యూమరేటర్లు లేఅవుట్ మ్యాపులు, జియోట్యాగ్డ్ డేటా ఆధారంగా తమకు కేటాయించిన ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరిస్తారని తెలిపారు. 'ఎన్యూమరేట్' మొబైల్ యాప్ ద్వారా భవనాల వినియోగం, కుటుంబ సభ్యుల వివరాలు, గృహ సౌకర్యాలు తదితర సమాచారాన్ని డిజిటల్ రూపంలో నమోదు చేస్తారన్నారు. ఒక్కో ఇంటి సర్వే పూర్తి కావడానికి సుమారు 10నిమిషాల సమయం పడుతుందని కర్ణన్ చెప్పారు. ఇంట్లో ఎవరైనా ఒకరు ఉంటే సరిపోతుందని, కుటుంబ పెద్ద పేరు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కేవలం 33 ప్రశ్నలు మాత్రమే అడుగుతామని, ఇతర వ్యక్తిగత వివరాలు సేకరించబోమని స్పష్టంచేశారు. సేకరించిన సమాచారం గోప్యంగా ఉంటుందని, ఆ డేటాను ఆర్‌టిఐ ద్వారా కానీ, కోర్టులకు కానీ ఇవ్వబోమని తెలిపారు. ఇప్పటికే నిర్వహించిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా సుమారు 1.27 లక్షల కుటుంబాలు తమంతట తాముగా (సెల్ఫ్ ఎన్యూమరేషన్) వివరాలను నమోదు చేసుకున్నాయని, ఫీల్డ్ ధృవీకరణ సమయంలో ఇది ఉపయోగపడుతుందన్నారు. మిగిలిన వారు ఎన్యూమరేటర్లకు సహకరించి, ప్రక్రియను విజయవంతం చేయాలని కర్ణన్ కోరారు.

**అన్ని భవనాలను పరిగణలోకి తీసుకుంటాం..**
నగరంలోని అన్ని రకాల భవనాలను, నివాస గృహాలు, కమర్షియల్ భవనాలు, ఆస్పత్రులు, హోటళ్లు, అనాథాశ్రమాలు, కళాశాలలు ఈ సర్వేలో భాగంగా కవర్ చేయనున్నట్లు తెలిపారు. ఒకే కిచెన్‌ను ఒక కుటుంబంగా పరిగణిస్తామని కర్ణన్ చెప్పారు. ఇళ్లకు వెళ్లే ఎన్యూమరేటర్లు తప్పనిసరిగా ఐడి కార్డులతో వస్తారని, ప్రజలు వారి గుర్తింపును పరిశీలించి వివరాలు ఇవ్వాలని సూచించారు. ఇంటికి తాళం వేసి ఉంటే తర్వాత మళ్లీ వస్తారన్నారు. ఖచ్చితమైన జనగణన గణాంకాలు నగరాభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు కీలకమన్నారు.

## సామాజిక బాధ్యతలోనూ 'శ్రీచైతన్య' ముందంజ

విధి నిర్వాహణలో ఉన్న పోలీసులకు నీళ్ళు, మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** విద్యారంగంలో అప్రతిహత విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ విద్యాసంస్థ 'శ్రీ చైతన్య' సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తమ ప్రత్యేకతను చాటుకుంది. హైదరాబాద్‌లోని మాధాపూర్, హైటెక్ సిటీ పరిసరాల్లో నిర్వహించిన భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసు సిబ్బందికి, మీడియా సిబ్బందికి శ్రీ చైతన్య విద్యాసంస్థల కావూరి హిల్స్ జోన్ టీమ్ మజ్జిగ, లస్సీ ప్యాకెట్లు, తాగునీటిని పంపిణీ చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ల దిశానిర్దేశంలో కావూరి హిల్స్ జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్ ఆంజనేయులు, ఎజిఎం శివ ప్రసాద్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, కష్టకాలంలో అధికారులకు అండగా నిలిచిన శ్రీచైతన్య బృందం తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## వన్యప్రాణి సంరక్షణలో భారత్ ప్రపంచానికి ఆదర్శం

గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వన్యప్రాణి సంరక్షణలో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. పెద్ద పులులు, చిరుతలు, సింహాల వంటి బిగ్ క్యాట్స్ సంరక్షణకు సహకారం పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో షేర్డ్ స్ట్రైప్స్ – షేర్డ్ ఫ్యూచర్ అంశంపై సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు దేశాల ప్రతినిధులు పాల్గొని వన్యప్రాణుల సంరక్షణలో తమ అనుభవాలను పంచుకున్నారు. తెలంగాణ అటవీ శాఖ, భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబిసిఎ) పరిధిలో ఈ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రపంచ స్థాయి వేదికగా ఎదుగుతోందని తెలిపారు. అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అడవులు, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు రాష్ట్రానికి గర్వకారణమని, గిరిజన సమాజాల సహకారంతో సంరక్షణ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సమావేశంలో మలేషియా, రష్యా, శ్రీలంక, థాయ్‌లాండ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పిసిసిఎఫ్ వినయ్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, జూపార్కుల డైరెక్టర్ డాక్టర్ సునీల్ హిరేమత్‌తో పాటు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

**పులిపిల్లలను దత్తత తీసుకున్న గవర్నర్..**
నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా రెండు పులి పిల్లలను దత్తత తీసుకున్నారు. 9 నెలల వయసు కలిగిన ఇషాన్ అనే మగ పులి పిల్లతో పాటు వన్యా అనే ఆడ పులి పిల్లను గవర్నర్ దత్తత తీసుకున్నారు. ఈ రెండు పులి పిల్లలు 30 జూలై 2025న జన్మించాయి. వీటి తల్లిదండ్రులు ప్రభాస్, మాల అనే పులులు. ఈ రెండు పులి పిల్లలకు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఇటీవలే నామకరణం చేయడం విశేషం.

## దక్షిణ మధ్య రైల్వేలలో రాత్రి తనిఖీలు

భద్రతా సమీక్ష సమావేశంలో రైల్వే జిఎం ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రైలు కార్యకలాపాల భద్రతను మరింత బలోపేతం చేయాలని సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులకు ఆదేశించారు. రాత్రి తనిఖీలు, లెవెల్ క్రాసింగ్‌ల పర్యవేక్షణ, విద్యుత్ సరఫరా వ్యవస్థల భద్రత వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల నిర్వహణ, రైల్వే స్టేషన్ల భద్రతా చర్యలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ తో పాటు ప్రధాన విభాగాధిపతులు పాల్గొన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ డివిజన్‌ల డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. జోన్ పరిధిలో రైళ్ల రాకపోకలు నిరంతరాయంగా, సురక్షితంగా సాగేందుకు భద్రతా పరికరాల నిర్వహణ, రైల్ ఫిట్టింగ్స్ తనిఖీలు క్రమం తప్పకుండా చేపట్టాలని జనరల్ మేనేజర్ సూచించారు. అధికారులు, ఇన్‌స్పెక్టర్లు దశలవారీ తనిఖీలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రయాణికుల భద్రతతో పాటు రైల్వే సిబ్బంది రక్షణ కూడా అత్యంత ప్రాధాన్యమని ఆయన తెలిపారు. తక్షణ అవసరాలకే కాకుండా దీర్ఘకాలిక భద్రతా వ్యవస్థ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

## 3డి ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్‌లోకి ఓలెక్ట్రా




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రముఖ ఎలక్ట్రిక్ బస్ తయారీ సంస్థ ఓలెక్ట్రా గ్రీన్ టెక్ ప్రపంచ ప్రఖ్యాత సాంకేతిక సంస్థ డసాల్ట్ సిస్టమ్స్‌తో కలిసి 3డి ఎక్స్‌పిరియన్స్ ప్లాట్‌ఫామ్‌ను స్వీకరించింది. ఈ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన, ఇంజనీరింగ్, తయారీ ప్రక్రియలను మరింత ఆధునికీకరించనున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా డిజైన్, సిమ్యులేషన్, తయారీ, డేటా నిర్వహణ వంటి అన్ని విభాగాలు ఒకే డిజిటల్ వేదికపై అనుసంధానమవుతాయని తెలిపారు. ఓలెక్ట్రా ఎండి మహేష్ బాబు మాట్లాడుతూ ఎలక్ట్రిఫికేషన్, డిజిటల్ ఇంజనీరింగ్ భవిష్యత్ మొబిలిటీకి కీలకమని తెలిపారు. డసాల్ట్ సిస్టమ్స్ ఇండియా ఎండి దీపక్ ఎన్‌జి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం భారత ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగానికి కొత్త దిశను చూపుతుందని పేర్కొన్నారు.

## టెక్నాలజీకి అనుగుణంగా మారాలి..

సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టెక్నాలజీకి అనుగుణంగా అన్ని స్థాయి ఉద్యోగుల విధుల్లో మార్పులకు శ్రీకారం చుట్టాలని రంగారెడ్డి డివిజన్ పమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ పి.దశరథ్ పిలుపునిచ్చారు. నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో సోమవారం రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్ సమీక్షా సమావేశం జరిగింది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రెవెన్యూ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ డిప్యూటి కమిషనర్లు, ఈఎస్‌లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు అనుగుణంగా రంగారెడ్డి ఎక్సైజ్ డివిజన్‌లోని శంషాబాద్, సరూర్‌నగర్, మేడ్చల్, మాల్కాజిగిరి, వికారాబాద్ ఎక్సైజ్ జిల్లాల్లో అవసరమైన మార్పులకు సిద్ధం కావాలని డిప్యూటీ కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రధానంగా రెవెన్యూను పెంచడం, బాకాయిలను వసూలు చేయడం, టెక్నాలజీకి అనుగుణంగా పని చేయడం అందరం నేర్చుకోవాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండ్‌లు కృష్ణ ప్రియ, ఉజ్వల రెడ్డి, ఫయాజోద్దీన్, నవీన్, విజయ భాస్కర్ గౌడ్‌లతోపాటు ఎఐఎస్‌లు, సిఐలు స పాల్గొన్నారు.

# సమర్ధవంతంగా ఇళ్ల గణన ప్రక్రియ

కలెక్టర్ నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ఇండ్ల గణన ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలో కొనసాగుతున్న ఇండ్ల గణన ప్రక్రియపై కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల గణన ప్రక్రియను అధికారులు నిబంధనలకు అనుగుణంగా సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. తమకు కేటాయించిన గృహ జాబితా బ్లాక్ పైన పూర్తి అవగాహన తెచ్చుకోవాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, గృహజాబితా కార్యక్రమం భవిష్యత్తు ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు కె.చంద్రారెడ్డి, డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, సిపిఓ సౌమ్య, జిల్లా సెన్సస్ ఇన్చార్జి శిరీష, ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్యుమరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా ప్రభుత్వం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/ఫరూక్‌నగర్ :** పేదింటి ఆడపడుచులకు ప్రభుత్వం అండగా ఉంటుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూక్‌నగర్‌లో వివిధ గ్రామాలకు చెందిన198 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం నిరు పేదల కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. షాద్‌నగర్ నియోజక వర్గంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగయ్య, నాయకులు కృష్ణా రెడ్డి, సుదర్శన్, అలీఖాన్, యాదగిరి యాదవ్, అనిల్, జంగయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.





### ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇబ్బందులు కల్గించొద్దు

**షాద్‌నగర్ :** ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు కల్గించవద్దని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా హౌజింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరిగతిన పూర్తి చేయాలని డిఇ సురేష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగనూరు బస్వం, వైజ్ చైర్మన్ అందే మోహన్, నాయకులు కృష్ణారెడ్డి, సుదర్శన్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బొడ్రాయి పండగ, విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం

**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** అమ్మవారి ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. సోమవారం షాద్‌నగర్ పరిధిలోని ఎల్లంపల్లిలో ఎల్లమ్మ బొడ్రాయి పండగ, విగ్రహా ప్రతిష్ఠన కార్యక్రమం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆధ్యాత్మీకంగా గ్రామ ప్రజలు ఆలోచించినప్పుడే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి ఎడాది అమ్మావారికి ప్రత్యేక పూజలు చేయడంతో గ్రామంలో చెడ్డు తొలిగిపోయి గ్రామ సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భవాని సుజాత మల్లేష్, క్రిష్ణ, అనుష రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, పార్టీ నాయకులు శ్రీశైలం, శంకరయ్య గౌడ్, మహేష్ యాదవ్, వేణు యాదవ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.





## సామూహిక యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** విద్యార్థులు పొగాకు, మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలని సామూహిక ప్రతిజ్ఞ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 12న పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులతో భారీ సభను నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా రావాలని రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి లోక్‌భవన్‌కు వెళ్ళి గవర్నర్ శుక్లాకు ఆహ్వానపత్రాన్ని అందించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని సిఎంకు గతంలో గవర్నర్ సూచించారు. గవర్నర్ సూచనను గౌరవిస్తు విద్యార్థులతో 'యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ' చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఓటర్ల వివరాల సవరణ ప్రక్రియను వేగవంతం చేయండి



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు (డిఈఓ)లు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఓ) సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ బి.ఆర్.కె.ఆర్ భవన్ నుండి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో (ఈఆర్ఓ)లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, ఈ నెలాఖరు నాటికి 90 శాతం పురోగతిని సాధించాలని కలెక్టర్లను సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గేటెడ్ కమ్యూనిటీలు, మురికివాడలు, రెసిడెన్షియల్ అసోసియేషన్‌లలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ)లు, సూపర్‌వైజర్లు పర్యటించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా తమ పరిధిలోని బిఎల్ఓలను సంప్రదించి మ్యాపింగ్ చేయించుకోవాలని సూచించారు. ఓటర్లకు మ్యాపింగ్ ప్రక్రియలో సహాయం చేయడానికి ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ ప్రక్రియలో స్వయం సహాయక సంఘాలు, రేషన్ షాపు డీలర్లు, ఉద్యోగ సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్ళిన వారు, ఒకే చోట కాకుండా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను ప్రామాణిక నిర్వహణ విధానం (ఎస్‌ఓపి) ప్రకారం సరిదిద్దాలని స్పష్టం చేశారు. అలాగే తప్పుగా జరిగిన మ్యాపింగ్‌లను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్లకు సూచించారు. ఇళ్లను గుర్తించడంలో కేవలం బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ) సహాయం మాత్రమే తీసుకోవాలని స్పష్టం చేశారు. బిఎల్ఓలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటర్ల సమాచారాన్ని లేదా ఓటిపిలను (ఓటిపి) అనధికార వ్యక్తులతో పంచుకోకూడదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఈఓ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు సిఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర రెడ్డి, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి అధికారులు ప్రచార మాధ్యమాల ద్వారా ఈ ప్రక్రియపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప చేసిందేమీలేదు : ఎంపి చామల

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి అధికారంలోకి వచ్చాక మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప చేసిందేమీలేదని కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ పర్యటనలో ప్రధాని మోదీ వ్యాఖ్యలపై ఎంపి చామల కిరణ్ రెడ్డి సోమవారం స్పందించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఏ విధంగా గుజరాత్ మోడల్‌కు సహకరించారో ఇప్పుడు తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీని కోరితే ఆయన అప్పుడు ఇచ్చినట్లు ఇస్తే ఇప్పుడు ఇస్తున్న దాంట్లో సగం నిధులు కూడా రావడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రాల నుంచి వచ్చే పన్నుల వాటాలను తిరిగి రాష్ట్రాలకు కేంద్రం ఇస్తుందన్నారు. కేంద్రం ఫెడరల్ వ్యవస్థలో అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సి ప్రధానమంత్రి అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఇతర రాజకీయ పార్టీలు ఉండవద్దు అనే లక్ష్యంతో మోదీ పనిచేస్తున్నారని, అందులో భాగంగా ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసి దేశంలో ఏక పార్టీగా బిజెపి ఉండాలని కుటిల యత్నం చేస్తున్నారని కిరణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఐసిసిలో ప్రధాన మంత్రి మోదీ రాజకీయాలు మాట్లాడను అంటూనే రాజకీయాలు మాట్లాడారని ఆయన పేర్కొన్నారు.

## టిజిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు.. మాస్టర్ స్కేల్ అమలు చేయాలి :జెఎసి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** టిజిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు ఏప్రిల్ 1, 2021 నుండి 11 శాతం వేతన సవరణ చేయడానికి ప్రభుత్వం, ఆర్‌టిసి యజమాన్యం ఒప్పుకున్నందున, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా మాస్టర్ స్కేల్ అమలు చేయాలని, కొత్త జీతాలు జూన్ నెల సాలరీ బిల్లుతో చెల్లించాలని ఆర్‌టిసి జెఎసి నాయకులు కోరారు. ఆర్‌టిసి జెఎసి అత్యవసర సమావేశం ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్ సుద్దాల సురేష్, కో కన్వీనర్ బి.యాదగిరి మాట్లాడుతూ ఆర్‌టిసి సమ్మె విరమణ సమయంలో ప్రభుత్వం, ఆర్‌టిసి యాజమాన్యం ఒప్పుకున్న 32 డిమాండ్లను జాప్యం చేయకుండా వెంటనే పరిష్కారం చేయాలని కోరామని తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం జూన్ 2 తేదీన అపాయింటెడ్ డేట్ ప్రకటన చేయాలని జెఎసితో పాటు అన్ని సంఘాలు కోరగా, సిఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆర్‌టిసిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.రాంరెడ్డి, జి.రాములు, బుద్ధ విశాల్, అక్తర్ పాషా, వి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థలో దశాబ్దాలుగా
# తెలంగాణపై వివక్ష

ప్రభుత్వ విద్యను దేశంలోనే.. నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

విద్యా రంగానికి సంబంధించిన రూ.1100 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శ్రీకారం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ విద్యను దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్.బి.స్టేడియంలో సోమవారం విద్యా వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యా రంగానికి సంబంధించిన రూ.1100 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. క్యూర్ ప్రాంతంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం విద్యా వ్యవస్థలోనూ దశాబ్దాలుగా వివక్షకు గురైందని పేర్కొన్నారు. 1969 తెలంగాణ ఉద్యమానికి కూడా ఇదే వివక్ష ప్రధాన కారణమని గుర్తు చేశారు. యూనివర్సిటీలు, విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే సమాజం బలహీనపడుతుందని, ఉత్తమ విద్య ద్వారానే మంచి సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి, కేవలం 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. అలాగే 22 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చామని, 36 వేల టీచర్ల బదిలీలను ఎలాంటి వివాదాలకు తావులేకుండా పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ పనితీరును నీతి ఆయోగ్ నాలుగు అంశాల్లో అభినందించిందన్నారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 19 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, 1.5 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో విద్యార్థిఉపాధ్యాయ నిష్పత్తి 17:1గా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు వెనుకబడి ఉన్నాయో విశ్లేషించి లోపాలను అధిగమించాలని సూచించారు. విద్యాశాఖకు ప్రస్తుతం బడ్జెట్‌లో 8 శాతం నిధులు కేటాయిస్తున్నామని, దానిని దశలవారీగా 15 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. అత్యుత్తమ విద్యా విధానాల అమలుకు ఫిన్‌లాండ్ వంటి దేశాలకు ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 25 మంది టీచర్లు ఫినాండ్‌లో విద్యా విధానాన్ని అధ్యయనం చేసి వచ్చారని, భవిష్యత్తులో మరో 500 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపే ఆలోచన ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పాలు, రాగిజావ అందించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ పేర్లతో వేర్వేరు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల కుల వివక్ష పెరుగుతోందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే కుల వివక్షను రూపుమాపేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. 100 నియోజకవర్గాల్లో రూ.20 వేల కోట్లతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు అనాథ శరణాలయాలు కావు, దేశ భవిష్యత్తును నిర్మించే వేదికలు అని సిఎం అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. విద్యాశాఖను తన వద్దే ఉంచుకోవడం వెనుక కూడా అదే ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు కె.కేశవ్‌రావు, ఎమ్మెల్సీ ఎం.కోదండరామ్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, వర్సిటీల విసిలు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరయ్యారు.

## సామరస్యంగా పరిష్కరించుకోవాలి

బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** జెన్‌కో సంస్థ యాజమాన్యం, ఉద్యోగులు సామరస్యపూర్వకంగా సమస్యలు పరిష్కరించుకోవాలని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల నియమాకాలలో రిజర్వేషన్ల అమలుపై బిసి కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ ఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్‌తో పాటు ట్రాన్స్‌కో సంస్థల కార్యాలయాలను సందర్శించి విచారణ చేపట్టింది. కాగా సోమవారం కమిషన్ జెన్‌కో కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టింది. 2014 నుండి నేటివరకు జరిగిన నియమాకాలలో అవలంబిస్తున్న పద్ధతులు, బిసిలకు జరుగుతున్న అన్యాయాలను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఓసి కటాఫ్ మార్కుల కంటే ఎక్కువ మార్కులు వచ్చి రిజర్వేషన్ కేటగిరిలో నియమించబడ్డ అభ్యర్థుల వివరాల గురించి కమిషన్ ఆరాతీసింది. దీనికి సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించవలసిందిగా సిఎండి ఎస్.హరీష్‌ని కమిషన్ కోరడం జరిగింది. ఈ సమావేశంలో బిసి కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, సభ్య కార్యదర్శి బి.బాల మాయదేవి, కమిషన్ అధికారులు అలాగే జెన్‌కో ఉన్నత అధికారులు, తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.కుమారస్వామి, వెంకన్నగౌడ్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ధ్యేయం

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్పత్తి, సేవా అండ్ రవాణా రంగాలు యువతకు అపారమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిస్తున్నాయని, ఈ రంగాల్లో నైపుణ్యతను పెంచుకోవడం ద్వారా యువత ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా ఎల్‌బి నగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళాను ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు టియుఎఫ్‌ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రాష్ట్ర రోడ్ల డెవలప్‌మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి జాబ్ మేళా కార్యక్రమానికి 123 కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. జాబ్ మేళా నిర్వహిస్తున్న కంపెనీల విధానాల గురించి యువతకు తెలియజేశారు. ఉదాహరణకు ఎఐ, ఐటి రంగాల గురించి ప్రదానంగా వివరించారు. అంతే కాకుండా ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రస్తుతం యువత అపార అవకాశాలు కల ఉత్పత్తి( మ్యానుఫ్యాక్చరింగ్), సేవా (సర్వీస్), రవాణా రంగాల్లో యువత నైపుణ్యత పెంచుకొని ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన డిఇఇటి నిరుద్యోగులకు, పరిశ్రమలకు మధ్య వారధిగా ఎన్నో అవకాశాలను కల్పిస్తున్నారన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ పరిశ్రమలు, ఐటి కంపెనీలు, ఇతర సేవా రంగాల సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి దాదాపు 4318 మంది ఉద్యోగార్థులు జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రసంగిస్తూ నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశమే ప్రభుత్వ సంకల్పమన్నారు. కార్యక్రమంలో 3716 ఉద్యోగార్థులు పాల్గొనగా 1645 మంది షార్ట్‌లిస్ట్ కాగా 779 ఉద్యోగార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన కొందరి అభ్యర్థులకు మంత్రి శ్రీధర్ బాబు చేత నియామక పత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఇఇటి డైరెక్టర్ జంభుళ్ల రాజేశ్వర్ రెడ్డి, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్లు శ్రీలక్ష్మి, డి.వినయ్ కుమార్, మహేష్, డిఇఇటి టాస్క్ సిఇఒ నితిన్‌కుమార్ రెడ్డి, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక రంగంలో సెర్ప్, పివిఎన్ఆర్‌టియు అవగాహన ఒప్పందం

మహిళలకు శిక్షణ, సాంకేతిక సహకారంతో ఆదాయ వనరుల పెంపే లక్ష్యం, సాంప్రదాయేతర రంగాల్లో మహిళల ఆదాయమే లక్ష్యం: మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రామీణ మహిళలు కేవలం సంప్రదాయ పనులకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆదాయాన్ని పెంచుకోవాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో సోమవారం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్), పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ (పివిఎన్ఆర్‌టివియు) మధ్య సోమవారం అవగాహన ఒప్పందం (ఎంఓయు) జరిగింది. ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సెర్ప్, వెటర్నరీ వర్సిటీల భాగస్వామ్యం మహిళల్లో స్వావలంబనను పెంచుతుందన్నారు. పశుసంవర్ధక రంగం ద్వారా ఆర్థిక సాధికారతతో పాటు కుటుంబాల పోషక భద్రత కూడా సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు పశుసంవర్ధక రంగం బలమైన ఆధారమని, స్వయం సహాయక సంఘాల మహిళలు సంప్రదాయ ఉపాధికి పరిమితం కాకుండా శాస్త్రీయ పద్ధతుల్లో ఆదాయ వనరులు పెంచుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా గ్రామీణ మహిళలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య శిక్షణ, మార్కెట్ అవగాహన అందుతుందన్నారు. సెర్ప్ సిఈఓ మాట్లాడుతూ గ్రామీణ పేద కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నైపుణ్య ఆధారిత ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా మహిళల ఆర్థిక స్థితిని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు వెటర్నరీ యూనివర్సిటీతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు, సమాఖ్యలను మరింత బలోపేతం చేస్తూ గ్రామీణ మహిళల్లో స్వావలంబన, సామూహిక భాగస్వామ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పివిఎన్ఆర్‌టియు రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.శరత్ చంద్రా మాట్లాడుతూ పాల ఉత్పత్తి, గొర్రెలు, మేకల పెంపకం, పౌల్ట్రీ రంగాల్లో విశ్వవిద్యాలయం పూర్తి స్థాయి సాంకేతిక సహకారం అందిస్తుందని తెలిపారు.

## నేడు హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి 4వ రాష్ట్ర ప్లీనరీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ జన సమితి నాలుగో ప్లీనరీ సమావేశం మంగళవారం జలవిహార్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ తెలిపారు. హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నరేంద్ర మోదీ పాల్గొన్న బిజెపి బహిరంగ సభలో చేసిన ప్రసంగం మన్ కీ బాత్ తరహాలో మాత్రమే ఉందని విమర్శించారు. జన గణనలో కుల గణన, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేస్తారని ఆశించామని, అయితే బంగారం కొనొద్దు, పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించాలనే సుభాషితాలతో సరిపెట్టారని వ్యాఖ్యానించారు. మంగళవారం నిర్వహించనున్న ప్లీనరీలో గత పోరాటాలు, విజయాలను సమీక్షించడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు కోదండరామ్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, బైరీ రమేష్, పల్లె వినయ్, మొగడంపల్లి ఆశప్ప, నిజ్జన రమేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధార సత్యం, నాయకులు వైజిఎస్ సలీం పాషా, వి.జేఎస్ ఎం అరుణ్ కుమార్, సర్దార్ వినోద్ కుమార్, శంకర్ రావు, చంద్రగిరి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు టిఆర్ఎస్ జెండా పండుగ

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ భావజాలాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు ఈనెల 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజుల పాటు జెండా పండుగ నిర్వహించాలని పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర రాజధాని నుంచి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలతో పాటు గ్రామాలు, వార్డుల వరకు పెద్ద ఎత్తున పార్టీ జెండాలను ఆవిష్కరించాలని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కవిత కోరారు. టిఆర్ఎస్ ఆవిర్భావ సభలో ప్రకటించిన పార్టీ విధానాలు, పాంచజన్య సిద్ధాంతాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలన్నారు. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా తెలంగాణ అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ ప్రధాన నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలు అమలులో ప్రజలు వంచనకు గురయ్యారని విమర్శించారు. వలస పాలన కాలం నాటి దుష్పరిణామాలు మళ్లీ కనిపిస్తున్నాయని, తెలంగాణ వస్తే జీవితాలు మారుతాయని ఆశించిన అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుతం అనిశ్చితిలో ఉన్నారన్నారు. రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, ప్రజల ఆకాంక్షల సాధన కోసం పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి అన్ని డిమాండ్లను పరిష్కరించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 న చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్టు జెఎసి కమిటీ పేర్కొంది. కమిటీ చైర్మన్ పులి లక్ష్మయ్య అధ్యక్షతన కాచిగూడలో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నాగన్న, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జకృష్ణ, నర్సయ్య, జశ్వంత్ (టిజెఎస్ పార్టీ) హాజరై చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, వైద్య, విద్య, మున్సిపల్, రెవెన్యూ తదితర విభాగాలలో సుమారు 5 లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలన్నారు.

## ఐకెపి కేంద్రాల్లో
# నిర్వాహకులే ముంచేశారు

- రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్న వైనం
- చోద్యం చూస్తున్న అధికారులు : లాభాలు ఆర్జిస్తున్న రైస్ మిల్లర్లు
- నిజామాబాద్ జిల్లాలో విస్మయం చెందే ఘటన

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** దళారులను నమ్మి మోస పోవద్దని ప్రభుత్వం ఒక వైపు అవగాహన కల్పిస్తుంటే ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోయిన సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో రైతులు ఐకెపి సెంటర్‌లో ధాన్యం అమ్మగా ప్రైవేట్‌గా రూ.2600 ఉన్న ధరను ప్రభుత్వం కేటాయించిన ప్రకారం రూ.2389 అదనంగా రూ.70లు ఇస్తూ సెంటర్ నిర్వాహకులు రైస్‌మిల్లర్లతో ఒప్పందం కుదుర్చుకోవటం విస్మయానికి గురి చేసింది? ఐకెపి సెంటర్ ద్వారా ఆర్ఎన్ఆర్ వడ్లు కొనుగోలు చేసి ఇతరుల పేరిట నమోదు చేసి రైతులను మోసం చేస్తున్నారు. ఆర్ఎన్ఆర్ వడ్లకు మార్కెట్‌లో రూ.2600 ధర ఉండగా, సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.2389కి మరో రూ.50 నుంచి 70 కలిపి రైతులకు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకుని మిగతా మొత్తాన్ని మింగిస్తున్నారు. దీంతో అటు ప్రభుత్వం, ఇటు రైతులు ఇద్దరు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుం ది. ఇప్పటికీ దాదాపు 20–30 వేలకు పైబడి సంచుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్టు తెలుస్తుంది. 15 వేల క్వింటాళ్లకు పైగా ధాన్యాన్ని రైతులు అమ్మినట్లు తెలుస్తుంది. అక్లూర్, పచ్చలనడ్కుడకు చెందిన రైస్‌మిల్లులకు ఈ ధాన్యాన్ని కేటాయింపు చేశారు. రైతుల వద్ద నుంచి తక్కువకు కొనుగోలు చేయటం, సంబంధిత అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం చూస్తుంటే ఇదంతా అధికారుల అండదండతోనే జరుగుతుందనట్టే అర్థమవుతుంది. అక్లూర్ రైస్‌మిల్‌లో పచ్చలనడ్కుడ సెంటర్ నుంచి వచ్చిన ధాన్యాన్ని మాత్రమే రైస్‌మిల్ యాజమాన్యం దింపుకుని కేటియింపు చేసిన ఇతర సొసైటీ ఐకెపిలకు సంబంధించిన ఇతర సెంటర్ల నుంచి వచ్చిన ధాన్యాన్ని మాత్రం దింపుకోకుండా ఐదారు రోజులు నిలిపివేయటం విస్మయానికి గురి చేస్తుంది. ప్రభుత్వం, అధికారులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో మాత్రమే ధాన్యాన్ని అమ్మాలని ఒక వైపు అవగాహన కల్పిస్తూ, జిల్లా కలెక్టర్ సైతం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తుంటే సివిల్ సప్లయి సంబంధిత అధికారులతో కుమ్మకై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

ఆర్ఎన్ఆర్ ధాన్యం ఉన్న సెంటర్ల ద్వారా ఒకే ఒకటి రెండు రైస్‌మిల్లులకు అలాట్‌మెంట్ చేయటంతో అధికారులకు రైస్‌మిల్లర్లకు మధ్య రూపాయి కారి ఒప్పందం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో ఆర్మూర్ ప్రాంతంలో ఎక్కువగా ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్, వేల్పూర్ మండలంలోని పచ్చలనడ్కుడలో 90 శాతం రైతులు పండించటంతో వారికి నచ్చిన రైస్‌మిల్లులకు అలాట్‌మెంట్ చేయటం జరిగిందని తెలుస్తుంది. జిల్లా అధికారులు అవగాహన కల్పించి మోసపోకుండా చూడాలని, రైతులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అక్కడి రైతులు కోరుతున్నారు.

**మోసపోతామనే ఐకెపి సెంటర్‌లో ధాన్యం అమ్ముతున్నాం : రాజేందర్ రైతు**

ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడంతో మోసపోతామని గ్రహించి ప్రభుత్వ ఐకెపి సెంటర్‌లో ధాన్యం అమ్మటం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే 50 నుంచి 70 రూపాయలు ఎక్కువగా ఇస్తామని సెంటర్ నిర్వాహకులు చెప్పారు. ఆర్ఎన్ఆర్ ధాన్యానికి బయట 2600 ధర ఉంది. కానీ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఆ ధర మాత్రం ఇవ్వటం లేదు. ప్రైవేట్ వ్యక్తులకు తక్కువకు అమ్ముకుంటే రైతులు అవగాహన లేక వెళ్లినట్లు అవుతుంది. కానీ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మిన 2600 ధర రావటం లేదు.

**రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు : డీఎస్ఓ శ్రీకాంత్‌రెడ్డి**

ఆర్ఎన్ఆర్‌కు బయట డిమాండ్ బాగా ఉంది. రూ.2600 ఉన్నప్పటికీ రైతులకు అవగాహన లేకపోవటంతో తక్కువ ధరకు బయట అమ్ముకుంటున్నారు. సొసైటీ, ఐకెపి ద్వారా తక్కువకు అమ్మితే రైతు మోసపోయినట్లు అది సొసైటీ ఐకెపి వాళ్లకే తెలుస్తుంది. మా దృష్టికి రాలేదు. రైతులు ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని ప్రభుత్వ సెంటర్లలో అమ్మి మోసపోవద్దు. బయట అమ్ముకుంటే ఎక్కువ ధరవచ్చే అవకాశాలున్నాయి. ఒకసారి పచ్చలనడ్కుడ సెంటర్‌ను తనిఖీ చేసి వివరాలు కనుక్కుంటాం. రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటాం.

## విద్యా రంగానికి ముఖ్యమంత్రి పెద్దపీట

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు భవిష్యత్తులో మంచి రోజులు రానున్నయని టిపిసిస ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు సిఎం రేవంత్‌రెడ్డి రూ. 225 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా శామీర్‌పేట డివిజన్ దేవరయాంజాల్‌కు చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్ష లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి కోర్ అర్బన్ ఎకనామి(సియూఆర్‌ఈ) పరిధిలోని మేడ్చల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరుతో పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. విద్యకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

### శామీర్‌పేట రెవెన్యూ తహసీల్దార్ సుచరిత

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని శామీర్‌పేట మండల తహాశీల్దార్ సుచరిత హెచ్చరించారు. శుక్రవారం శామీర్‌పేట మండల రెవెన్యూ పరిదిలోని బొమ్మరాశిపేటలో సుమారు 17 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి స్వాదీనం చేసుకున్నారు. ఇట్టి భూమి కొందరి వ్యక్తుల కబంధ హస్తాల్లో ఉండటంతో తహాశీల్దార్ సుచరిత రంగప్రవేశం చేసి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. కోట్ల రూపాయల విలువ గల భూములను కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడటంతో అధికారులు ప్రభుత్వ భూములను కాపాడటానికి చర్యలు చేపట్టారు. సర్వే నెంబర్ 416/2 లో 1012 ఎకరాలు, 417/2 లో 313 ఎకరాలు, 429/2లో 336 ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించామని ఆ భూమిలో ప్రభుత్వ బోర్డులు పాతిస్తామని చెప్పారు. ఈ భూమి చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇట్టి భూమిలో ఏదైన ఆక్రమణలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాఘవ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకోవాలి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కీసర మండలం నాగారం ఉన్నత పాఠశాలలో వేసవి సెలవులలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకోవడానికి వేసవి శిక్షణ శిబిరరం ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి జమదగ్ని విచ్చేశారు. ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కంప్యూటర్ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, యోగ, లైఫ్ స్కిల్స్ అంశాలతో కూడిన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవచ్చుననిఅన్నారు. సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాములు, ఇందిర, రాజ్యలక్ష్మి ,అరవిందకుమార్, నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య పరిష్కరించాలని వినతి

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కీసర డివిజన్ పరిధిలోని కీసర స్నేహ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ డిసి వసంతకు వినతి పత్రం సమర్పించారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. కీసర డివిజన్ పరిధిలోని స్నేహ కాలనీలో 15 రోజులుగా నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ట్యాంకర్ల ద్వారా కూడా నీరు అందడం లేదన్నారు. శాశ్వత పరిష్కారం చూపాలని లేనియెడల అంబేద్కర్ చౌరస్తాలో ఖాళీ బిందెలతో నిరసన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రమేష్,కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు

### డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకట మణి కరణ్

**ప్రజాపక్షం/దుండిగల్:** దుండిగల్ సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న భవనాలపై సోమవారం అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకట మణి కరన్ పర్యవేక్షణలో అధికారులు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్న పలు నిర్మాణాలను సీజ్ చేశారు. బహదూర్ పల్లిలోని టెక్ మహీంద్రా వద్ద అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవంతిని, దుండిగల్‌లోని విశ్వసాయి టౌన్షిప్ వద్ద పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న షెడ్డును, అలాగే బౌరంపేటలోని షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్ ను అధికారులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టులో కక్షిదారుల సౌకర్యార్థం ల్యాండ్‌లైన్ ఫోన్

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కుషాయిగూడలోని మేడ్చల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఇ సేవ కేంద్రంలో కక్షిదారుల సౌకర్యార్థం ల్యాండ్ లైన్ 040 27119366 నంబర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బాలభాస్కర్‌రావు ప్రారంభించారు.ల్యాండ్‌లైన్ ద్వారా కేసు వివరాలు,జడ్జిల సెలవులు, కోర్టుల వివరాలు,ఉచిత న్యాయ సేవ వివరాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అజ్హర్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై చర్యలు

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సిపిఐ



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** కబ్జాలకు సహకరిస్తున్న అవినీతి అధికారుల ను బదిలీ చేయాలంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ కోరారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు దామోదర్‌రెడ్డి, శంకర్, రచ్చ కిషన ధర్మేంద్ర, సత్యప్రసాద్, నరేంద్ర ప్రసాద్, అమరావతి బాబు, బాబులతో కల్సి ఆయన సోమవా రం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో లిఖితపూర్వక ఫిర్యాదు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలంలోని గాజుల రామారంలోని సర్వే నంబర్ 329, 342, 326, 307 జగద్గిరిగుట్టలోని 348/1 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను గతంలో హైడ్రా అధికారులు కూల్చివేసినప్పటి నుండి కబ్జాలు తగ్గుముఖం పట్టాయని, ఇటీవలి కాలంగా కబ్జాదారులు తిరిగి విజృంభిస్తున్నారన్నారు. దీనికంతటికి కారణం గతంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి డిప్యూటి తహసీల్దార్‌గా పదోన్నతితో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకొన్న సుధాకర్ కబ్జాదారులకు బహిరంగంగా సహకరించటమే కారణమని తెలిపారు. ఈ విషయంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి అవినీతి అధికారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా చూడాలని కోరారు.

**పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలి**

జవహర్‌నగర్‌లో అర్హులైన పేద కుటుంబీకులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని సిపిఐ కోరింది. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటపల్లి శంకర్, పార్టీ శ్రేణులు దర్శనం యాదగిరి, స్వరూప్ నాయక్, అంబాల ఎల్లయ్య, కొండా సత్యసాగర్, నాని సురేష్ తదితరులతో కల్సి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం వేలాది మంది నిరుపేదలు ధరఖాస్తు చేసుకొన్నా ఇప్పటి వరకు ఎవరికీ కేటాయించకుండా కాలయాపన చేసారన్నారు.



ఇప్పటికైనా జిల్లా అధికారులు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించి సొంత ఇంటి కల నేర్చాలని కోరారు.

**పాత్రికేయులకు సంక్షేమ కార్యక్రమాలు అందించాలి సిపిఐ, సిపిఎం నేతలు**

పాత్రికేయులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు, హామీల మేరకు సరైన నిర్ణయాలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, జిల్లా కార్యదర్శి పి.సత్యం కోరారు. సోమవారం పార్టీకి చెందిన దామోదర్‌రెడ్డి, శంకర్, ధర్మేంద్ర, సత్యప్రసాద్, రచ్చ కిషన్, నరేంద్ర ప్రసాద్, బాబులతో పాటు సిఐటియు నేతలు చంద్రశేఖర్, ఉన్ని క్రిష్ణన్‌లతో కల్సి జిల్లా కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటైన ప్రెస్‌క్లబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజల మధ్య జర్నలిస్టులు వారధిలాగా పనిచేస్తూ ప్రజలకు మేలు జరిగేలా చూడటంలో రేయింబవళ్లు విధులు నిర్వహిస్తుంటారని, మీడియా మిత్రులందరికి పూర్తి స్థాయిలో రక్షణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు రవిచంద్ర, రవీందర్, కృష్ణ, రామకృష్ణ, తదితరులు శాలువాలతో సత్కరించారు.



# మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం

### మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపల్ జగ్గంగూడలో ఎంపి నిధులు రూ.10 లక్షలు జనరల్ ఫండ్ రూ.2లక్షలతో సిసి రోడ్డుకు భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లోని అన్ని వార్డుల ను దశల వారీగా అభివృద్ధి పరుచుటకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, పిఆర్ ఎఇ సనా షాహీన్, కౌన్సిలర్ ఇర్రి స్వప్న రవీందర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ఎఎంసి మాజి వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్‌రెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, జహంగీర్, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్థులు, పాల్గొన్నారు.

**సమ్మర్ క్యాంప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి

ప్రజాపక్షం/శామీర్‌పేట : విద్యా వారోత్సవాల్లో బాగంగా విద్యాశాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి అన్నారు.

సోమవారం మూడుచింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్‌లోని జడ్పి హై స్కూల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా సమ్మర్ క్యాంప్‌ను ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రారంబించారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులను జాం రవి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ సమ్మర్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నారని చెప్పారు.

ఈ క్యాంప్‌లో డ్రాయింగ్, పేయింటింగ్, యోగా, ఇంగ్లీష్ గ్లామర్, స్టోరీ టెల్లింగ్, వ్యక్తిత్వ వికాసం, కూడ ఎంతో ముఖ్యమైందని అన్నారు. యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు, పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులను కల్పిస్తామని చెప్పారు. లక్ష్మాపూర్‌లో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల




విద్యాదికారి భాగ్యమణి, పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం శారదా రాజ్యలక్ష్మి, కౌన్సిలర్ సరిత, మాజి సర్పంచ్ సింగం అంజనేయులు, మాజి ఎంపిటిసి పారుపల్లి నాగరాజు, యువ నాయకుడు క్యాతం మధుకృష్ణ, నాయకులు గౌటె గోపాల్, శ్రీనివాస్, ఆకుల భూపాల్, పాఠశాల కమిటీ చైర్మన్ రాజారాం సాంబల, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు 19.10 కోట్లు కేటాయించడం హర్షం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలకు 19.10 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాప్రా సర్కిల్ కాంగ్రెస్ నాయకులతో కలసి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలకు మంచి రోజులు వచ్చాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, పావనీరెడ్డి, నాయకులు అంజిరెడ్డి, కాసులు పోచయ్యగౌడ్, సీతారాంరెడ్డి, గోపాల్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ సమస్యల సాధన వాల్ పోస్టర్ విడుదల

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమస్యల సాధనకోసం నిర్వహించే బంద్ కార్యక్రమం వాల్ పోస్టర్‌ని కుత్బుల్లాపూర్, కెపిఆర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు కెఎం ప్రతాప్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కెఎం ప్రతాప్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే సెంట్రింగ్ పనుల బంద్‌ని శాంతియుతంగా నిర్వహించాలని సూచించారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటానని చెప్పారు. భవన నిర్మాణ సెంట్రింగ్ కాంట్రాక్టర్‌లు, సెంట్రింగ్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, తప్పనిసరి గా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జై దుర్గా భవాని సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్, అశోక్, వెంకటేశ్వర రావు, ఇంద్రసేనారెడ్డి, నర్సింహా రెడ్డి, నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణమా... నిజమా!

*అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల వింత వైఖరి
*మల్కాజిగిరి, కీసర, మౌలాలి సర్కిళ్లకు ఒకే ఒక్క ఎసిపి అధికారి
*వందల కొద్దీ అక్రమ నిర్మాణాలు, మామూళ్లిస్తే పూర్తి సహకారం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో అవినీతి పేరుకొని పోయింది. కార్పొరేషన్ పరిధుల్లో ఏర్పాటైన మౌలాలి, కీసర, సర్కిళ్లకు సైతం టౌన్‌ప్లానింగ్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయ టౌన్‌ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలకు బాహాటంగా సహకరిస్తున్నాడంటూ ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఆయా సర్కిళ్లలో తమ కింది స్థాయి సిబ్బందితో పాటు కొంతమందిని మధ్య వర్తులుగా ఏర్పాటు చేసుకొన్న ప్రయివేట్ వ్యక్తులతో ఆయా నిర్మాణాల అతిక్రమణల మేరకు లక్షల రూపాయల్లో ప్యాకేజి లు మామూళ్లుగా తీసుకొంటూ నిర్మాణాలు పూర్తయ్యేవరకు పూర్తిగా సహకరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



సామాన్య జనం ఏ మాత్రం ఉల్లంఘించి నా క్షణాల్లో దేగల్లా వాలిపోయి పనులను ఆపేసే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు, సిబ్బంది మామూల్లిచ్చిన నిర్మాణాల వంక మాత్రం చూడ రు. నిబంధనలను ఉల్లంఘిస్తున్నారంటూ ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అయ్యో అలాగా, నా కళ్లకు ఇంత వరకు కనపడలేదని, సిబ్బందిని పంపి విచారణ జరిపించి అవసరమైతే చర్యలు తీసుకొంటామని చెప్పి మరింత దండుకొంటూ నిర్మాణాలు మరింత వేగంగా పూర్తి చేసుకోవాలని సలహాలిస్తున్నారు.

**వినాయకనగర్ అక్రమ నిర్మాణం కనపడనే లేదంటూ ఎసిపి**

నిత్యం రద్దీగా ఉండే వినాయకనగర్ ప్రధాన రహదారిపై నివాస గృహ అనుమతులకు భిన్నంగా ఓ విద్యాసంస్థకు అద్దెకిచ్చే లక్ష్యంగా రెండు పెద్ద షట్లర్లతో కమర్షియల్ నిర్మాణం పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు తనకు కనపడనే లేదని టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్రీనివాస్ స్పష్టం చేయటం గమనార్హం.

ఈ విషయంపై ఎసిపిని వివరణ కోరగా తనకు కానీ తమ సిబ్బందికి గాను ఉల్లంఘనల విషయం ఇప్పటి వరకు కనపడలేదని, ఇప్పటి వరకు తమకు ఈ భవన విషయంలో ఫిర్యాదులు రాలేదని, సిబ్బందిని పంపించి తనీఖీ చేసి ఉల్లంఘనలు చేస్తే చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ నిర్మాణం కేవలం నివాస గృహానికే తప్ప కమర్షియల్‌కు మాత్రం ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేసారు.

## ఆర్టీసి బస్సు సదుపాయాన్ని ఉపయోగించుకోవాలి

### బిఆర్‌ఎస్ ఎల్పి విప్ కెపి వివేకానంద



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఆర్టీసి బస్సు సదుపాయాన్ని ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్‌ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ మహదేవపురం నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా ఆర్టీసి బస్సు సర్వీసుని ఎమ్మెల్యే వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ఆర్టీసి బస్సు ప్రయాణం ఎంతగానో సురక్షితమైందని, ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్టీసి సేవలను అందించాలని అన్నారు. మహదేవపురం నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా ప్రారంభించిన ఈ బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాలయ్యనగర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్, సంక్షేమ సంఘం సభ్యులు గంగయ్య, సునీల్ కుమార్, పార్వతి, సాయిలు, నాయకులు విజయ రాంరెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కమలాకర్, నవాబ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

**సమగ్ర ఓటరు జాబితా రూపకల్పన ప్రతి పౌరుడి బాధ్యత**

సమగ్ర ఓటరు జాబితా రూపకల్పన ప్రతి పౌరుని బాధ్యత అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలో ఎస్ఐఆర్ పై నాయకులు, బిఎల్‌ఎలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కెపి వివేకానంద పాల్గొని మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ, ప్రాముఖ్యత పాటించాల్సిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. పారదర్శకత, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందేలా ప్రతి నాయకుడు, బిఎల్‌ఎలు పనిచేయాలని, 2002 జనాభా ప్రాతిపదికన ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఎస్ఐఆర్ కార్యక్రమంలో నిజమైన ఓటర్లను గుర్తించడంతో పాటు డూప్లికేట్ ఓట్లు, పర్మినెంట్ మైగ్రేటెడ్ ఓట్లు, అసలు మనుషులులేని పేర్లతో ఉన్న ఓట్లను గుర్తించడం, కుటుంబ సభ్యుల ఓట్లను మ్యాపింగ్ చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం, ఇంకా ఏమైనా చేర్పులు, మార్పులు ఉంటే వాటిని సరిదిద్దేలా నాయకులు, బిఎల్‌ఎలు, సంక్షేమ సంఘాల నాయకులు, సీనియర్ సిటిజన్స్, యువత ఒక బాధ్యతగా తీసుకుని ప్రజలను చైతన్యపరుస్తూ అధికారులను సమన్వయ పరుచుకుంటూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకునేలా పనిచేయాలని సూచించారు. రానున్న రోజుల్లో బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వంలో పార్టీ బలోపేతం కోసం చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, నూతన కమిటీల నియామకంతో పాటు పార్టీ పటిష్టతకు మరింతగా ప్రజల్లోకి ఎలా దూసుకువెళ్లాలి అనే, తీసుకోవాల్సిన కార్యాచరణను వివరించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజావాణికి 150 దరఖాస్తులు : కలెక్టర్

**ప్రజాపక్షం/వికారాబాద్:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను 150 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు 30రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి జిఇఓ సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/బంట్వారం:** ముఖ్యమంత్రి సహాయ ద్వారా నిధి నిరుపేదలకు అందించె సహాయం ఎంతో అవసరమని రోంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి సోమావారం అన్నారు. కార్యక్రమంలో బాగంగా చెవేళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి కార్యలయం నుండి సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల ను కోసం ధరఖాస్తు చేసేకోగా, అనారోగ్యంతో బాధపడుతున్నా , రోంపల్లి గ్రామానికి చెందిన మంబపూరం మౌనిక కు 60 వేలు, బేగరి నిర్మలమ్మకు 15వేల రూపాయలు విలువ గల చెక్కులను ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి వ్యక్తి సహాయకులు శ్రీ వై హరి ప్రసాద్ చేతుల మీదుగా లబ్ది దారుల కు చెక్కులను సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో రోంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## 'బేటీ బచావో కాదు బేటా బచావో'గా బిజెపి నినాదం

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వ్యవహారంపై బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్‌మహిళా అధ్యక్షురాలు కొరిపెల్లి నిర్మల మాట్లాడుతూ, బేటీ బచావో అంటూ దేశవ్యాప్తంగా నినాదాలు ఇచ్చే బీజేపీ, ఇప్పుడు బేటా బచావో విధానాన్ని అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. మైనర్ బాలికపై అత్యాచారం కేసులో పోక్సో చట్టంకింద కేసు నమోదైనప్పటి కీ, నిందితుడు సాయి భగీరథ్‌ను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం రాష్ట్ర ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, నాయకులు ఆకుల మధుకర్, కందుకూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతతో ఉపాధి కూలీలు జాగ్రత్తగా ఉండాలి

### గేట్ వనంపల్లి గ్రామ సర్పంచ్ అనిత ఆంజనేయులు

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** మండుతున్న ఎండల తీవ్రతతో గ్రామాలలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గేట్ వనంపల్లి గ్రామ సర్పంచ్ అనిత ఆంజనేయులు ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో ఉపాధికూలీలకు బాదాం జ్యూస్, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని వివిధ పనిస్థలాలను స్వయంగా సందర్శించిన ఆమె, కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, తక్షణ ఉపశమనంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత ఆంజనేయు లు మాట్లాడుతూ, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో కూలీలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. తరచూ నీరు తాగడం, మజ్జిగ వంటి చల్లని పానీయాలు తీసుకోవడం ద్వారా శరీరంలో నీటిలోపం రాకుండా చూసుకోవాలి. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ బాల్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, వార్డు సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొని సర్పంచ్ చేపట్టిన ఈ చర్యను అభినందించారు.



